
అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 26 | గురువారం 29 జనవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-




## సీమ ప్రజలకు దైవ అనుగ్రహంతో

# మంచి జరగాలి



**దత్త పీఠం ఆధ్వర్యంలో భారీగా వన మహోత్సవం**

**బొమ్మపర్తి జయలక్ష్మి పురంలో చెట్లు నాటిన శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ**

**శ్రీ శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ**

**దత్త క్రియా యోగాతో ఆరోగ్యం**

**జయలక్ష్మి పురంలో దత్త క్రియాయోగ తరగతులు ప్రారంభం**

**అంకుశం ప్రతినిధి అనంతపురం జనవరి 29**

దైవ అనుగ్రహంతో సీమ ప్రజలకు ఎల్లప్పుడూ మంచి జరగాలని అందరూ బాగుండాలని అందుకోసం దత్తపీఠం ఎల్లప్పుడూ కృషి చేస్తుందనిరాయలసీమను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా దత్తపీఠం అనంతపురం జిల్లాలోని రాప్తాడు మండలంలో గల జయలక్ష్మి పురం బొమ్మపర్తి నందు దత్త వనమోత్సవాన్ని నిర్వహించడం జరుగుతున్నదని దీని ద్వారా వర్షాలు పెద్ద ఎత్తున కురుస్తాయని దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు రాప్తాడు మండలం - మిగతా2లో










## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# మరో కీలక మలుపు



- కేసీఆర్‌కు సిట్ నోటీసులు
- కేసీఆర్ ఇంటికి వెళ్లి నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు
- మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు రావాలని నోటీసులు
- రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తును వేగవంతం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. హైదరాబాద్ నందినగర్‌లో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. రేపు మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 65 ఏళ్ల వయసు దృష్ట్యా పీఎస్‌కు రావాల్సిన అవసరం లేదని తెలిపారు. విచారణకు హాజరయ్యేందుకు హైదరాబాద్ పరిధిలోని అనువైన ప్రాంతం వివరాలు తెలపాలని సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే కేటీఆర్, - మిగతా3లో

## గతంలో అధికారం ఇస్తే ఏం చేశారు జగన్?



ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

అధికారం కోసమే జగన్ పాట్లు.. గతంలో అధికారం ఇస్తే ఏం చేశారు

మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 2 నుంచి యాత్ర చేపట్టనున్నట్లు షర్మిల వెల్లడి

# ఏపీ బెంచ్‌మార్క్‌గా ప్రాజెక్టుల అమలు



- ఏపీలో 2 లేన్ల జాతీయ రహదారులను 4 లేన్లుగా మార్చండి
- సీఎం చంద్రబాబు ఆదేశం
- ఏపీలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రోడ్ నెట్‌వర్క్ విస్తరణ, రోడ్ డెన్సిటీ పెంపుపై కీలక చర్చ
- 2-లేన్ల రహదారులను 4-లేన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలో రోడ్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా విస్తరించేందుకు తక్షణమే ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణ, రాష్ట్ర రహదారుల అభివృద్ధి, రోడ్ డెన్సిటీ పెంపుదల వంటి కీలక అంశాలపై చర్చించారు. - మిగతా3లో

## రసాయనాలతో తిరుమల లడ్డూ..

# అసెంబ్లీలో చర్చిద్దాం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

జనసేన ఎమ్మెల్యేలతో సమావేశంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత పాలకులు నెయ్యే లేకుండా రసాయనాల మిశ్రమాన్ని తిరుమలకు సరఫరా చేశారని పవన్ వ్యాఖ్యానించారు. రసాయనాలతో లడ్డూ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భక్తుల ఆరో గ్యాన్ని దెబ్బతీసిన వైకాపా అరాచకాలను ప్రజలకు చెబుదామ న్నారు. శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంపై శాసనసభలో చర్చిద్దామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా క్షేమమే ధ్యేయంగా బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనాలని సూచించారు.

**రైల్వేకోడూరు ఎమ్మెల్యే వ్యవహారంపై..**

రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై వచ్చిన ఆరోపణలపై సమావేశంలో చర్చ జరిగింది. త్రిసభ్య కమిటీ విచారణకు వచ్చి అరవ శ్రీధర్ వివరణ ఇవ్వాలని శాసన సభ్యులు తెలిపారు. కమిటీ నివేదిక ప్రకారం పవన్ కల్యాణ్ చర్యలు తీసుకోవాలని చెప్పారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే జనసేన లక్ష్యంగా వైకాపా తప్పుడు ప్రచారం చేయిస్తోందని పవన్ దృష్టికి సభ్యులు తీసుకెళ్లారు.

# పీలా బ్రదర్స్ పొలిటికల్ వార్



**విశాఖపట్టణం :** ఉమ్మడి విశాఖ జిల్లాలో పీలా ఫ్యామిలీ టీడీపీకి నమ్మిన బంటు వంటిది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీనే నమ్ముకుని రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. పీలా మహలక్ష్మి నాయుడు దగ్గరి నుంచి టీడీపీ అధిష్టానం కూడా ఆ ఫ్యామిలీకి చాలా ఇంపార్టెన్స్ ఇస్తూ వస్తోంది. విశాఖ జిల్లాలో గవర సామాజికవర్గం నుంచి అత్యంత బలమైన నాయకత్వంగా ఉన్నారు పీలా ఫ్యామిలీ. మహలక్ష్మి నాయుడు తర్వాత ఆయన కుమారులు రాజకీయాల్లోకి వచ్చారు. వ్యాపార వ్యవహారాలు సాగిస్తూ పాలిటిక్స్‌లో యాక్టీవ్‌గా ఉంటున్నారు. పీలా శ్రీనివాసరావు ప్రస్తుతం గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ మేయర్‌గా ఉన్నారు. పీలా గోవింద్ అనకాపల్లి ఎమ్మెల్యేగా గతంలో పని చేసి ప్రస్తుతం అర్బన్ ఫైనాన్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోస్ట్‌లో కొనసాగుతున్నారు. అయితే విశాఖ పాలిటిక్స్‌లో పీలా బ్రదర్స్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిపోయారు. క్యాడర్ మీద, కిందిస్థాయి నేతలపై చిర్రుబుర్రులాడుతూ..పెద్ద పెద్ద బహిరంగ వేదికలపై రచ్చ చేస్తూ టాక్ ఆఫ్ ది కాంట్రవర్సీగా ఉంటున్నారట. ఈ మధ్యే హోంమంత్రి అనిత అనకాపల్లి జిల్లాలో పర్యటించారు. ఆమె తిరుగు ప్రయాణమైన సమయంలో తన అనుచరులుతో కలిసి అనితతో మాట్లాడేందుకు పీలా గోవింద్ ప్రయత్నాలు చేశారు. అయితే తన బిజీ షెడ్యూల్ కారణంగా పీలా గోవింద్‌ను గమనించకుండా హోంమంత్రి కారెక్కి వెళ్లిపోయారుతాను పిలిచినా సరే కనీసం ఖాతరు చేయకుండా కారెక్కి వెళ్లిపోవడమేంటని పీలా గోవింద్ హోంమంత్రి అనితకు నేరుగా ఫోన్ కాల్ చేశారు. తన క్యాడర్ ముందు స్పీకర్ పెట్టి మాట్లాడారు. తాను మాజీ ఎమ్మెల్యేనని, లెక్క చేయకుండా వెళ్లిపోవడం ఏంటని రుసరుసలాడారు. దీంతో అనిత పరిస్థితిని వివరించి సర్ది చెప్పుకోవాల్సి వచ్చింది. తన అనుచరుల ముందు తనకు అవమానం జరిగిందంటూ పీలా గోవింద్ నానా యాగీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇగో విషయంలో సోదరుడు పీలా గోవింద్‌కు తానేం తక్కువ కాదంటూ మేయర్ పీలా శ్రీనివాసరావు కూడా రెచ్చిపోయారు. విశాఖ ఉత్సవ్ ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రులు, జిల్లా ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అయితే ప్రారంభోత్సవ సమయంలో వేదికపై సీట్ల సర్దుబాటులో భాగంగా కలెక్టర్ హరేందిర ప్రసాద్..జోక్యం చేసుకుని మేయర్ పీలా శ్రీనివాసరావును మరో చోటకు మారాలని సూచించారు. అంతే వెంటనే మేయర్ ఒంటికాలిపై లేచి కలెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ మేయర్ అంటే కనీసం గౌరవం లేదా.? నన్నే సీటు మారమంటారా.? ప్రొటోకాల్ తెలియదా.? నీ సంగతి చూస్తా అంటూ వార్నింగ్ ఇచ్చారు. కలెక్టర్ సర్ది చెప్పబోయినా సరే పీలా శ్రీనివాసారవు ఏమాత్రం పట్టించుకోలేదు. వేదికపై నుంచి కిందకు వెళ్లిపోయారు. ఉత్సవ్ ఓపెనింగ్‌కు వచ్చిన ప్రజలు, అటు ప్రజాప్రతినిధులు మేయర్ గారి దూకుడును చూసి విస్తుపోయారట. పీలా సోదరులు ఇలా చిందులేయడం ఇదేం కొత్త కాదంట. ఎన్నికల టైమ్‌లో టీడీపీ అధిష్టానం అనకాపల్లి ఎమ్మెల్యే సీటును జనసేనకు కేటాయించడంతో అప్పటి టికెట్ ఆశావహుడు పీలా గోవింద్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదంటున్నారు. ఏకంగా చంద్రబాబును వ్యతిరేకిస్తూ తన క్యాడర్‌ను రంగంలోకి దించి దిష్టిబొమ్మలు తగుల పెట్టడం, ఫ్లెక్సీలు చించడం, చంద్రబాబు, లోకేశ్‌పై దూషణలకు దిగారంటూ గుర్తు చేస్తున్నారు. అలాగే పీలా శ్రీనివాసరావు కూడా గత కార్పొరేషన్ ఎన్నికలకు ముందు పలువురు కార్పొరేటర్లకు ఫండింగ్ చేసి చీటికి మాటికి రెచ్చిపోయేవారట. అప్పట్లో పార్టీ పరిస్థితుల దృష్ట్యా నేతలంతా సర్దుకుపోయారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టీడీపీ అధికారంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా సరే పీలా సోదరులు ఏ మాత్రం మారడం లేదని తెలుగు తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారట. చీటికి..మాటికి అలక పాన్పు ఎక్కడం.. లేకుంటే, సహనం కొల్పోయి, కోపంతో పక్కవారిపై అరవడం వీళ్లకు అలవాటుగా మారిందని గుసగుసలు పెట్టుకుంటున్నారట. తండ్రి మహలక్ష్మి నాయుడు పార్టీకి వీర విధేయుడని..కుమారులకు అవకాశాలు ఇస్తే ఇలా రోడ్ల మీద వీరంగం వేసి పార్టీని బజారుకు ఈడుస్తున్నారని మండిపడుతున్నారు పలువురు తెలుగు తమ్ముళ్లు. ఈ అన్నదమ్ముల వ్యవహార తీరు ఎప్పుడు మారుతుందో..తమకు ఎప్పుడు ఈ తలపోటు తప్పుతుందోనని రగిలిపోతున్నారట టీడీపీ లీడర్లు.

# జూన్ 26న భోగాపురం ఎయిర్ పోర్ట్ రెడీ



**విజయనగరం :** ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్. ఏపీలో ఇప్పటికే చాలా ఎయిర్‌పోర్టులు అందుబాటలో ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడప, కర్నూలు, రాజమండ్రి వంటి జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. త్వరలో మరో కొత్త ఎయిర్‌పోర్ట్ ఏపీ ప్రజలకు అందుబాటులోకి రానుంది. దీని వల్ల ప్రధానంగా ఉత్తరాంధ్ర ప్రజలకు భారీ లబ్ది చేకూరనుంది. ప్రయాణ సౌకర్యంతో పాటు ఎయిర్‌పోర్ట్ వల్ల రవాణా సౌకర్యాలు పెరగడం వల్ల కొత్త కంపెనీలు రానున్నాయి. దీంతో హోటళ్లు, లాజిస్టిక్ వ్యాపారం పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇప్పటికే ఈ ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తవ్వగా.. ఏప్రిల్‌లో ప్రారంభించనున్నారు. ఇప్పటికే ట్రయల్ రన్స్ పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఎప్పుడు ప్రారంభం అవుతుందనే దానిపై కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు క్లారిటీ ఇచ్చారు. జూన్ 26న భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. జనవరి 1వ తేదీన ట్రయల్ రన్ కింద తొలి విమానం ల్యాండ్ అయినట్లు తెలిపారు. ఈ ట్రయల్ రన్‌లో భాగంగా ఢిల్లీ నుంచి ఇండిగో విమానం భోగాపురంకు చేరుకుంది. ఈ విమానంలో రామ్మోహన్ నాయుడితో పాటు ఎంపీలు, విమానయాన సంస్థ ఉన్నతాధికారులు ప్రయాణించారు. ఈ ఎయిర్‌పోర్ట్ పనులు దాదాపు అన్నీ పూర్తయ్యాయని, ప్రారంభించేందుకు పనులు వేగంగా జరుగుతున్నాయని తాజాగా రాహ్మోహన్ నాయుడు అన్నారు. అటు భారత్‌లో విమానాల తయారీకి బ్రెజిల్ విమాన తయారీ సంస్థ ఎంబ్రాయర్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఏపీ, గుజరాత్‌లో తయారీ యూనిట్లను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో భోగాపురంలో చేత యూనిట్‌ను ఎంబ్రాయ్ సంస్థ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. భూమి కేటాయించడంతో పాటు మౌలిక సదుపాయాల కోసం వసతులు కల్పిస్తామని ప్రభుత్వం ఆఫర్ ఇచ్చిందిఎంబ్రాయర్ సంస్థ చిన్న, మధ్యస్థ, సైనిక, ట్రాన్స్‌పోర్ట్ విమానాలను తయారు చేయనుంది. దీంతో భోగాపురంలో మెయింటనెన్స్ రిపేర్ అండ్ ఓవర్ హాల్, ఏరోస్పేస్ కస్టర్లు ఏర్పాటు చేసేలా ఏపీ ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. భోగాపురంలో ఇది ఏర్పాటు చేస్తే మరింత ప్రయోజనం జరగనుంది. భారత్‌లో ఎంబ్రాయర్ సంస్థ విమాన తయారీ యూనిట్లను ఏర్పాటు చేయనుండంపై రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. భారత్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం శుభపరిణామమని తెలిపారు. భారత్ విమానయాన రంగంలో ఇదొక కీలక మైలురాయిగా పేర్కొన్నారు. ఈ భూముల్లో విమానాల తయారీ ప్రాజెక్టును కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ పారిశ్రామిక పార్కుకు భూములు చాలా అనుకూలమైన ప్రదేశంలో ఉన్నాయి. ఇవి జాతీయ రహదారికి దగ్గరగా ఉన్నాయి.. అలాగే బెంగళూరు దేవనహళ్లి అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా సమీపంలోనే ఉన్నాయి. ఈ కారణాల వల్ల రవాణా సౌకర్యం చాలా బాగుంటుందని చెబుతున్నారు. మొత్తం మీద విమానాల తయారీ కేంద్రాలు కనుక ఏర్పాటు చేస్తే.. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు దశ తిరిగినట్లే.

## సిద్ధార్థాలూద్రాకు కాసులే.. కాసులు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యున్నత స్థాయి చట్టపరమైన పోరాటాల కోసం భారీగా ఖర్చు చేస్తోంది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ప్రభుత్వం తరపున వాదించిన సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రాకు తాజాగా రూ. 1,15,50,000 ఫీజుగా చెల్లిస్తూ హోం శాఖ రెండు వేర్వేరు జీవోలను విడుదల చేసింది. క్రైమ్ నెం. 21/2024 కు సంబంధించిన ఈ కేసులో నిందితులకు బెయిల్ రాకుండా అడ్డుకోవడంలో లూత్రా కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 104 ప్రకారం, సెప్టెంబర్ 2025లో ఐదు రోజుల పాటు (19, 22, 23, 24, 26 తేదీల్లో) హైకోర్టులో జరిగిన విచారణకు సిద్ధార్థ్ లూత్రా హాజరయ్యారు. ఈ ఐదు రోజులకు గానూ ఆయనకు కోటి రూపాయల ప్రొఫెషనల్ ఫీజును ప్రభుత్వం ఖరారు చేసింది. ఇందులో విశేషమేమిటంటే, సెప్టెంబర్ 24న ఒక్క రోజు హాజరీకే ఆయనకు రూ. 40 లక్షలు చెల్లించారు. మిగిలిన నాలుగు రోజులకు రోజుకు రూ. 10 లక్షల చొప్పున ఫీజు లెక్కించారు. దీనికి అదనంగా 10 శాతం క్లర్కేజీ (రూ. 10 లక్షలు) కలిపి మొత్తం రూ. 1.10 కోట్లు మంజూరు చేశారు. మరోవైపు, నవంబర్ 18, 2025న జరిగిన ఒకే ఒక్క విచారణ కోసం ప్రభుత్వం మరో రూ. 5.50 లక్షలను (రూ. 5 లక్షల ఫీజు + రూ. 50 వేల క్లర్కేజీ) జీవో నెం. 103 ద్వారా విడుదల చేసింది. సిద్ధార్థ్ లూత్రా వంటి టాప్ రేటెడ్ లాయర్లను రంగంలోకి దించారంటేనే ఈ కేసు ఎంత సీరియస్సో అర్థం చేసుకోవచ్చు. గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ వేదికగా వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం ఆరోపిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా మద్యం పాలసీని మార్చడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 3,500 కోట్ల నుండి రూ. 5,000 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని సీఐడీ అభియోగం మోపింది. కొన్ని ప్రత్యేక డిస్టిలరీలకే మేలు చేసేలా టెండర్లు కట్టబెట్టడం, ప్రముఖ బ్రాండ్లను రాష్ట్రం నుండి తప్పించి నాణ్యత లేని లోకల్ బ్రాండ్లను ప్రోత్సహించడం ద్వారా భారీగా ముడుపులు అందాయని కేసు నమోదైంది. ఈ కేసులో గత ప్రభుత్వంలోని కీలక నేతలు, కొందరు ఐఏఎస్ అధికారులు నిందితులుగా ఉండటంతో ఇది రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. ఈ కేసు కేవలం ఒక అవినీతి కేసు మాత్రమే కాదు, రాజకీయంగా కూడా ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకం. మద్యం కుంభకోణం ద్వారా సామాన్య ప్రజల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, రాష్ట్ర ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడిందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కేసులో నిందితులు చాలా బలవంతులు కావడంతో, హైకోర్టులో వారికి బెయిల్ రాకుండా చూడటం, క్వాష్ పిటిషన్లను ఎదుర్కోవడానికి సిద్ధార్థ్ లూత్రా వంటి నిపుణుల అవసరం ఏర్పడింది. సాధారణంగా ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు పరిమితుల కంటే సిద్ధార్థ్ లూత్రా ఫీజు ఎక్కువగా ఉన్నప్పటికీ, కేసు ప్రాముఖ్యత దృష్ట్యా నిబంధనలను సడలించి మరీ ఈ నిధులను మంజూరు చేసింది. సిద్ధార్థ్ లూత్రా గతంలోనూ రాష్ట్రానికి సంబంధించిన అనేక హై-ప్రొఫైల్ కేసులను డీల్ చేసిన అనుభవం ఉండటంతో, ప్రభుత్వం ఆయనపైనే పూర్తి నమ్మకం ఉంచింది. ఈ ఫీజులను చెల్లించడానికి ప్రభుత్వం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుండి ప్రత్యేక అనుమతులు తీసుకుంది.

## గతంలో అధికారం ఇస్తే ఏం చేశారు జగన్?

విజయవాడ: వైకాపా అధినేత జగన్ పాదయాత్ర చేయనున్నట్లు ప్రకటించడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. అధికారం కోసమే జగన్ పాట్లు అని ఎద్దేవా చేశారు. గతంలో అధికారం ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు. జలయజ్ఞం పూర్తి చేయగలిగారా? నవరత్నాల్లో పెట్టిన హామీలను అమలు చేశారా? మద్యనిషేధం అమలు చేశారా? అని నిలదీశారు. అధికారం ఇస్తే ఒక్క రోజు కూడా బయటకు రాలేదని, ఆ పార్టీ వాళ్లకే అందుబాటులో లేరని విమర్శించారు. ఏడాది తర్వాత చేసే పాదయాత్ర గురించి ఇప్పుడు ఎందుకు ప్రకటన చేశారని ప్రశ్నించారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 2 నుంచి యాత్ర చేపట్టనున్నట్లు షర్మిల వెల్లడించారు. అప్పట్లో పథకం ప్రారంభమైన శింగనమల నియోజకవర్గం బండ్లపల్లి నుంచి మళ్లీ యాత్రను ప్రారంభిస్తున్నామని చెప్పారు. తానే స్వయంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని తెలిపారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలని, కూలీల రోజువారీ వేతనాన్ని రూ.400కు పెంచాలని డిమాండ్ చేశారు

## జగన్‌కు దమ్ముంటే 11వ తేదీన అసెంబ్లీకి 11మంది సభ్యులతో రావాలి

-మొదటిపేజీ తరువాయి

కోసమే తనకు అనుకూలమైన డెయిరీలకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలు సడలించారని ఆరోపించారు. "4 లక్షల లీటర్ల ఆవుపాలు కావాలనే నిబంధనను ఎందుకు ఎత్తివేశారు? పాలే లేని డెయిరీలకు నెయ్యి ఆర్డర్లు ఇచ్చి, హవాలా రూపంలో ముడుపులు అందుకున్నారు" అని దుయ్యబట్టారు. రసాయనాలతో తయారు చేసిన ఈ నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు కూడా ఉన్నట్లు ప్రాథమికంగా తెలిసిందని మంత్రి తెలిపారు. లడ్డూ కోసం వాడిన నకిలీ పదార్థాల్లో మోనో గ్లిజరైట్, మీటా క్యారటిన్, ఎసిడిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ వంటి రసాయనాలు వెలుగు చూశాయని వివరించారు. మోనో గ్లిజరైట్‌లో జంతు లేదా వెజిటేబుల్ కొవ్వు ఉండే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారని పేర్కొన్నారు. "జగనే ఒక కల్తీ. కల్తీ నాయకులతో గత ఐదేళ్లు కల్తీ ప్రభుత్వాన్ని నడిపారు. దైవంపై నమ్మకం లేకపోవడం వల్లే తిరుమలపై ఇలాంటి అపవిత్ర కుట్రలకు పాల్పడ్డారు. దేవుడితో ఆటలాడిన జగన్ అందుకు తగ్గ ఫలితం అనుభవించి తీరుతారు" అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక వచ్చాక మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు.

## ఏపీ బెంచ్‌మార్క్‌గా ప్రాజెక్టుల అమలు

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్‌హెచ్ ప్రాజెక్టుల పురోగతిని, కొత్తగా చేపట్టాల్సిన రహదారుల నిర్మాణం గురించి అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఒక బెంచ్‌మార్క్‌గా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పనుల్లో నాణ్యత, వేగం పాటించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, జాతీయ రహదారుల సంస్థ (చీనాా×)కు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విజయసాయి రెడ్డి సలహా పాటిస్తే జగన్‌కే మంచిది

-మొదటిపేజీ తరువాయి

విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎత్తిపొడిచారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన సుభాష్, జగన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. శాంతి స్వరూప్ అనే కళాకారుడు ఆడవేషం ధరించిన పురుషుడనే కనీస విషయం కూడా జగన్‌కు తెలియకపోవడం విచారకరమన్నారు. ఈ విషయంపై కనీసం వారి పార్టీలోని మాజీ మంత్రి రోజాను అడిగినా తెలిసిపోయేదని చురక అంటించారు. ఇంట్లో సెట్టింగులు వేసుకునే జగన్‌కు తమ జిల్లాలో జరిగే సంక్రాంతి సంబరాల సంస్కృతి ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. పోలీసుల బట్టలిప్పి చూస్తానంటూ జగన్ చేసే విచిత్ర వ్యాఖ్యల అర్థం ఆయనకే తెలియాలని అన్నారు. బడుగు, బలహీన వర్గాల నాయకులను 'వాడు', 'వీడు' అంటూ జగన్ అవమానించడం సరికాదన్నారు. తమ నాయకుడు సంస్కారం నేర్పారు కాబట్టే తాము జగన్‌ను వ్యక్తిగతంగా దూషించడం లేదని స్పష్టం చేశారు. సంక్రాంతికి, గణతంత్ర దినోత్సవానికి కనీసం జెండా ఎగరేయడానికి కూడా బయటకు రాని జగన్, వేడుకలను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే ఏడాది కూడా తమ సంస్కృతిని చాటేలా ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తామని సవాల్ విసిరారు. జగన్ తన కోటలో ఉండే చీకటి గది నుంచి బయటకు వచ్చి, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని మంత్రి సుభాష్ హితవు పలికారు. కోటరీని మార్చుకోమని విజయసాయి రెడ్డి ఇస్తున్న సలహాను పాటిస్తే జగన్‌కే మంచిదని సూచించారు.

## సీమ ప్రజలకు దైవ అనుగ్రహంతో మంచి జరగాలి

-మొదటిపేజీ తరువాయి

బొమ్మపర్తి జయలక్ష్మి పురం గ్రామంలో దత్త వనమోత్సవం కార్యక్రమం దత్తవనం చెట్లు నాటే కార్యక్రమాన్ని దత్తపీఠం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దత్తపీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ పాల్గొని చెట్లు నాటారు అనంతపురం జిల్లా కరువు నుంచి కాపాడాలన్నదే లక్ష్యం అని ఈ ప్రాంతంలో వర్షాలు కురిసి రైతుల ఆనందంగా ఉండాలన్నదే దత్తపీఠం లక్ష్యం అని జయలక్ష్మి పురం బొమ్మ పరిధిలో 100 ఎకరాల్లో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీని ద్వారా ఇక్కడ ప్రజలకు వర్షాలు కురవడంతో పాటు ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ ధ్యేయమని తన సొంత గ్రామంలో ఇది చేయాలని సంకల్పించామనిశ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు అనంతపురం జిల్లా జిల్లాలో ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని చెట్లు సంరక్షించాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందని నేటి యువత ముఖ్యంగా మన రాయలసీమలో పెద్ద ఎత్తున చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించడం ద్వారా రాయలసీమలో మంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు అదేవిధంగా ఈరోజు జయలక్ష్మి పురంలో దత్త క్రియాయోగ తరగతులను ప్రారంభించామని దీని ద్వారా ఆరోగ్యం సిద్ధిస్తుందని నేటి ప్రపంచంలో యోగా ప్రతి మానవుడు ఒక భాగస్వామిగా కావాల్సిన అవసరం ఉందని యోగా ద్వారా అన్ని ఆరోగ్యానికి శక్తిని ఇస్తుందని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు దత్తపీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ మాట్లాడుతూ దత్తపీఠం ఆధ్వర్యంలో జయలక్ష్మి పురం బొమ్మ పరిధిలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దత్త క్రియాయోగ తరగతులను జయలక్ష్మి పురంలో నిర్వహించడం జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు 500 మందికి ఈ కార్యక్రమంలో దత్త క్రియ యోగ తరగతులు నిర్వహిస్తున్నామని వారు వాయా ప్రాంతాల్లో ఆయా జిల్లాలలో దత్త పీఠం ఆధ్వర్యంలో యోగ నిర్వహించి ప్రజలందరికీ ఆరోగ్యం ఇవ్వాలన్నదే దత్తపీఠం లక్ష్యమని శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ అన్నారు అనంతరం స్వామీజీ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు సాయంత్రం దత్త భక్తులకు స్వామీజీ దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చ రామలింగారెడ్డి కుటుంబ సమేతంగా స్వామీజీని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారుమైసూరు దత్తపీఠం నుంచి శ్రీనాథ్ స్వామీజీ ట్రస్ట్ సభ్యులు ట్రస్టు సభ్యులు నారాయణ శర్మ నాయుడుతదితరులు పాల్గొన్నారు స్వామీజీ మూడు రోజులపాటు జయలక్ష్మి పురంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు జయలక్ష్మి మాత ఆరాధోత్సవం ఫిబ్రవరి ఒకటో తారీఖున ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించడానికి దత్త పీఠం ఏర్పాట్లు చేస్తుంది శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రతిరోజు ఉద

## నిధుల కోసం ఢిల్లీకి జనసేనాని

**కాకినాడ :** ఏపీ ఉప ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎక్కువగా రాష్ట్రంలోనే ఉండి తన శాఖల పనులను పర్యవేక్షిస్తున్న విషయం తెలిసిందే. దాదాపు గత ఇరవై నెలల కాలంలో ఒకటి రెండు సందర్భాలు తప్ప ఆయన ఢిల్లీ వెళ్లలేదు. పరిపాలనపై పూర్తి పట్టు సాధించాలనే ఉద్దేశంతో శాఖల పనితీరును దగ్గరుండి చూసుకుంటూ నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఇదిలా ఉండగా, మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు మంత్రి నారా లోకేష్ తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్రానికి అవసరమైన నిధుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి పవన్ కళ్యాణ్ కూడా ఢిల్లీ

# ధర్మవరం మార్కెట్ యార్డులో ఉన్నటువంటి కంది కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి జనవరి 29:** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం పట్టణంలో కంది కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరీఫ్ కంది పంట సాగు చేసినటువంటి రైతుల నుంచి క్వింటాలకి 8000 రూపాయల మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్యాదిండి గ్రామానికి చెందిన రైతు శివ శంకర్ గారు మాట్లాడుతూ తాను మూడు ఎకరాలలో కంది పంట సాగు చేశానని దానిలో పండిన 10 బస్తాల కంది పంటను కొనుగోలు కేంద్రంలో విక్రయించడానికి వచ్చానని, ప్రభుత్వం వారు క్వింటాలు కంది 8000 రూపాయలు చెల్లించి కొనుగోలు చేయడం వలన వారికి మంచి ధర వచ్చిందని కలెక్టర్ గారికి తెలియజేస్తూ తన హర్షాన్ని తెలియజేశారు. కలెక్టర్ గారు మాట్లాడుతూ ఇప్పటివరకు



జిల్లాలో 19 కొనుగోల కేంద్రాల ద్వారా 1270 మంది రైతులకు సంబంధించిన 2080 క్వింటాళ్ల కందిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులందరూ ప్రభుత్వం వారు నిర్ణయించిన నాణ్యత ప్రమాణాల మేరకు తేమ 12% మించకుండా తమ పంటలను కొనుగోలు కేంద్రాలకు తీసుకొని గిట్టుబాటు ధరలకు అమ్మవచ్చు అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి



శ్రీకృష్ణయ్య, మార్క్ ఫెడ్ జిల్లా అధికారిని శ్రీమతి గీతమ్మ,ధర్మవరం వ్యవసాయ అధికారులు ముస్తఫా, ఓబిరెడ్డి , ధర్మవరం గ్రామ రైతులు పాల్గొన్నారు. కలెక్టర్ గారు స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం ద్వారా ప్రభుత్వ సర్వీసులు మరింతగా రైతులకు చేరుతాయని రైతులు తమ హర్షం వెలిబుచ్చారు.

# యనమల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న యువనేత మనోజ్







**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 29:** తుని నియోజకవర్గం ఎ.వి.నగరంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానశీలో మాజీ మంత్రివర్యులు ,తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరోసభ్యులు శ్రీ యనమల రామకృష్ణుడు దంపతులు, తుని నియోజకవర్గ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి యనమల దివ్య గోపినాథ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వార్లను దర్శించుకున్న యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, టిడిపి నాయకులు దేవానంద్ రెడ్డి (బాబా) పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం డ్రైవర్ల ఆరోగ్యమే ప్రాధాన్యం







- జిల్లా ఎస్పీ పి. జగదీష్
- ఆటో, ట్యాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జనవరి 29:** అనంతపురం జిల్లాలో రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని అందుకోసం డ్రైవర్ల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రతి డ్రైవరు ఇందులో భాగస్వాములు కావాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పిలుపునిచ్చారు అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ మిషన్ సంయుక్తంగా ఆటో ట్యాక్సీ డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి జగదీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి జగదీష్ మాట్లాడుతూరోడ్డు సేఫ్టీ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఆటో, ట్యాక్సీ, లారీ డ్రైవర్ల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని అన్నారుజిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీస్ ఆసుపత్రి ప్రాంగణంలో కార్యక్రమం. డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణ ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా శిబిరం ఏర్పాటు సవీర ఆసుపత్రి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (++ఎ) వైద్యులు, కీర్తి మెడికల్ స్టోర్ సిబ్బంది వైద్య సేవలులి 200 మంది డ్రైవర్లకు ఈసిజి, 2డి ఎకో, కంటి పరీక్షలు, పంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం డ్రైవర్లకు అవసరమైన వైద్య సూచనలు అందజేతలి డ్రైవర్లకు ఖాకీ దుస్తులు అందజేసిన జిల్లా ఎస్పీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే పోస్టర్లు, స్టిక్కర్లు ఆవిష్కరణ
ఆటో వాహనాలపై రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన పోస్టర్లు, స్టిక్కర్లు అతికింపులి లిడ్రైవర్లు ఆరోగ్యంగా ఉంటేనే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని జిల్లా ఎస్పీ జగదీష్ స్పష్టం చేశారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు ప్రధాన కారణాలని హెచ్చరికలి ట్రాఫిక్ నిబంధనలు జరిమానాల కోసం కాకుండా ప్రాణ రక్షణ కోసమేనని అవగాహన లిరోడ్డు భద్రత ఒక బాధ్యత కాదు, అది మనందరి కర్తవ్యం" అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు.

**కార్యక్రమానికి ఆటో డ్రైవర్ల నుంచి అనూహ్య స్పందన**

**ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు :**
ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి అశ్విని మణిదీప్, ఏ.ఆర్ అదనపు



ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం డీఎస్పీ వి. శ్రీనివాసరావు, సి.ఐ లు వెంకటేష్ నాయక్, జాకీర్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్, శేఖర్, జయపాల్ రెడ్డి, శేషగిరి, ఎస్సైలు సాకే త్రిలోక్ నాథ్, లక్ష్మినారాయణ, పోలీస్ ఆసుపత్రి వైద్యులు కౌసర్ బేగం, సవీరా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఆదిశేషు, షేక్ చాందిని, ఇర్ఫాన్, మేనేజర్ ఆరీఫ్ & కీర్తి మెడికల్ స్టోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వై సిపి పై కల్తీ నెయ్యి ఆరోపణలు చేసిన ధర్మవరం టీడీపీ....



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 29:** టిడిపి ధర్మవరం నియోజకవర్గం ఇన్ ఛార్జీ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు పట్టణము లోని స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద స్థానిక టిడిపి ఆధ్వర్యంలో ప్ల కార్డులు ప్రదర్శిస్తూ గత ప్రభుత్వ పాలనాలో వైసిపి గద్దలు చేసిన కల్తీ నెయ్యి పై సిట్ విచారణ చేసి అందులో కల్తీ ఉందని చెబుతున్న కూడా, లేదు అని వైసిపి గద్దల బుకాయించడంపై వారికి వ్యతిరేకంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రభుత్వం చేసింది మహా పాపమని దాదాపు 68.15 లక్షలు కిలోల కల్తి నెయ్యితో, 20 కోట్ల లడ్డూ ప్రసాదాలు తయారు చేయడం తో 250 కోట్లను తమ జేబులో వేసుకున్నారని ఆదిస్కాం కాక మరేమిటని ,అందులోనూ పవిత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం కల్తీ చేయడం భక్తుల మనోభావాలు దెబ్బతీయటమేనని కనీసము ఇంగితం లేకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించడం జరిగింది... దానికి తోడు చేసిన తప్పులు సరిదిద్దుకోవడానికి వైసిపి పార్టీ వారిని అధికార పక్షం వారిపై అనవసర మాటలతో రాద్ధాంతం చేసే విధంగా ప్రోత్సహించడం జగన్ పరిపాటేననీ గత ఎన్నికల్లో ప్రజలు కేవలం 11 సీట్ల కే పరిమతం చేసిన కూడా సిగ్గు శరలు వదిలి బుకయించడం ఎంత వరకు సమంజసమని ఇప్పటికైనా పద్ధతులు మానుకోవాలని హెచ్చరించడం జరిగింది.

# జాతీయ ఆరోగ్య మిషన్ కోసం రూ.128.43 కోట్లు విడుదల

**(అంకుశం, అమరావతి, జనవరి 29):** రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కలిపి జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా రూ.128.43 కోట్లను వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ విడుదల చేసింది వీటిని వచ్చే నెల 20వ తేదీ నాటికి ఖర్చు పెట్టాలని స్పష్టంచేసింది. గరిష్టంగా గుంటూరు జిల్లాకు రూ.26.1 కోట్లు, నెల్లూరు జిల్లాకు రూ.8.60 కోట్లు, కష్ణా జిల్లాకు రూ.6.21 కోట్ల చొప్పున ఎన్హెచ్ఎం బడ్జెట్లో చివరి విడత కింద (202526) విడుదల చేసినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు మిగిలిన జిల్లాలకు గరిష్టంగా రూ.5.20 కోట్ల నుంచి రూ.2 కోట్ల చొప్పున పంపించినట్లు తెలిపారు. మంగళగిరిలోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయంలో గురువారం జిల్లా విద్యా శాఖ అధికారులతో జరిగిన సమావేశం (వర్చువల్)లో వీరపాండియన్ మార్గదర్శకాలు అనుసరించి నిధులను ఖర్చుపెట్టి, వివరాలు సమర్పించాలని స్పష్టంచేశారు

# అంగరంగ వైభవంగా భీష్మ ఏకాదశి!



**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 29:** భీష్మ ఏకాదశి సందర్భంగా ఈరోజు బెస్త సేవా సంఘం, అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో,గంగపుత్ర కమ్యూనిటీ హాల్, ఆదర్శనగర్ అనంతపురం నగరంలో బెస్తలందరూ అంగరంగ వైభవంగా వేడుకలు జరుపుకున్నారు .మొదట భీష్ముని చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి, పూజ నిర్వహించి,హారతి, తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ మాట్లాడుతూ, చరిత్రలో భీష్మ ఏకాదశికి ఎంతో ప్రాచుర్యం ఉన్నదని, ధర్మ పరిరక్షణ కోసం భీష్మ పితామహుడు ఆజన్మాంతం బ్రహ్మచారిగా ఉండిపోవడంతో పాటు,ధర్మాన్ని గెలిపించడం కోసం,తన చేతిలో ఆయుధం ఉన్నంతసేపు హరిహర బ్రహ్మాదులు కూడా జయించలేరని తెలిసి,తన మరణ రహస్యాన్ని పాండవులకు చెప్పిన త్యాగశీలి అని,గంగపుత్రుడైన భీష్ముడు మహాభారతానికి మూలపురుషుడని, భారతదేశంలో ఇంత ప్రాముఖ్యత కలిగి, ఆదర్శవంతమైన, ధర్మ పరిరక్షణ కోసం పాటుపడిన భీష్ముని,ప్రతి ఏటా మాగ శుద్ధ ఏకాదశి,సూర్యుడు ఉత్తరాయణ ప్రయాణం ప్రారంభ రోజును స్మరించుకోవడం కోసం, భీష్మ ఏకాదశిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కేవీ రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్,ట్రెజరర్ నాగేంద్ర, ఉపాధ్యక్షులు గంగప్ప,గౌరవ అధ్యక్షులు చంద్రబాబు ,కే శ్రీనివాసులు, బి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ప్రసాద్, మల్లేశ్వరి, పాపన్న, సురేష్, మల్లికార్జున, శ్రీధర్, గోవిందరాజులు, చలపతి, తదితర బెస్త సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్

- తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని తేల్చిన సుప్రీంకోర్టు సిట్
- పామాయిల్, ఇతర కెమికల్స్ వాడినట్లు తేల్చిన సిట్
- చేసిన తప్పు కప్పిపుచ్చుకోడానికి జగన్ బ్యాచ్ బుకాయింపు
- మంత్రి సవిత మండిపాటు
- నేతన్నలకు ఏప్రిల్ నుంచి ఉచిత విద్యుత్ అమలు చేస్తామన్న మంత్రి



**(అంకుశం, అమరావతి, జనవరి 29):** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆస్తుల కొట్టేయన్న కుట్రతో పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని జగన్ కల్తీ చేయించారని మంత్రి సవిత మండిపడ్డారు. తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ స్పష్టంచేసిందన్నారు. పామాయిల్, ఇతర కెమికల్స్ తో తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని, నెయ్యిలేదని సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ స్పష్టం చేసిందన్నారు. అమరావతిలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జంతుకొవ్వు లేదు కదా...అని చేసిన తప్పు కప్పిపుచ్చుకోడానికి వైసీపీ బ్యాచ్ బుకాయిస్తోందన్నారు. తిరుపతి లడ్డూ కల్తీ జరగడం వాస్తవమన్నారు. మద్యం కల్తీ చేయడమే కాకుండా చివరికి వెంకన్న ప్రసాదాన్ని సైతం కల్తీ చేశారని మండిపడ్డారు. కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ అని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. తిరుపతి లడ్డూ కల్తీ విషయంలో చట్టం తనపని తానుచేసుకుపోతుందని మంత్రి సవిత నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు.

**ఏప్రిల్ నుంచి హామీని అమలు చేస్తాం..**

నేతన్నలకు ఎన్నికల్లో ఇచ్చిన మరో కీలక హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పిందని, ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లను ఉచితంగా అందజేయనున్నట్లు వెల్లడించారు. మగ్గం కలిగిన నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం ఉన్న చేనేతలకు 500 యూనిట్లు ఉచితంగా అందజేయనున్నామన్నారు. మగ్గం కలిగిన 93 వేల కుటుంబాలు, మర మగ్గాలు వాడుతున్న 10,534 కుటుంబాలు మొత్తం 1,03,534 కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకంతో లబ్ది కలుగనుందన్నారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వంపై ఏడాదికి రూ.85 కోట్లకుపైగా భారం పడనున్నట్లు వెల్లడించారు. మగ్గం వాడే నేతన్నకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ.8,640లు ఆదా కానున్నట్లు తెలిపారు. మర మగ్గం లబ్దిదారులకు నెలకు రూ.1800లు, ఏడాదికి రూ.21,600లు ఆర్థికంగా లబ్ధికలుగుతున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా గ్రామీణ విలేఖరులకు పునశ్చరణ తరగతులు

- ఈ నెల 31, ఫిబ్రవరి 1న నిర్వహిస్తామని సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి వెల్లడి



**(అంకుశం, అమరావతి, జనవరి 29):** సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా గ్రామీణ విలేఖరులకు పునశ్చరణ తరగతులు ఈ నెల 31, ఫిబ్రవరి 1న నిర్వహిస్తామని సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ వెల్లడించారు. కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపం లో సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన పాత్రికేయ ప్రముఖుల ద్వారా వివిధ అంశాలపై గ్రామీణ విలేఖరులకు తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పునశ్చరణ తరగతుల ప్రారంభ సమావేశాలలో జిల్లా కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్, జిల్లా పోలీసుసూపరింటెండెంట్ ఉమా మహేశ్వర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.

# పేదలకు కష్టం అంటే సీఎం చంద్రబాబు ఉదారంగా స్పందిస్తున్నారు

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్
- నియోజకవర్గంలో 34మందికి రూ.17.10లక్షల చెక్కులు అందజేత
- ఇది పేదల పక్షాన ఉండే ప్రభుత్వమన్న శ్రీరామ్



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 29:** పేదలకు ఆరోగ్యం విషయంలో ఏ కష్టం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారని.. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. నియోజకవర్గంలోని పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. మొత్తం 34మందికి 17.10లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కొన్ని సార్లు ఎన్టీఆర్ వైద్య సేవలు అందనివారు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చంద్రబాబు ఆదుకుంటున్నారన్నారు. ఇప్పటి వరకు ధర్మవరం నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం చేశారన్నారు. వైద్య పరంగా ఎవరికి కష్టం ఉన్నా.. ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు...ఆయన వెంట ధర్మవరం టీడీపీ నాయకులు కమతం కాటమయ్య పరిసే సుధాకర్, తదితరులు వున్నారు.

# చంద్రన్న నాయకత్వంలో మహిళల ఆర్థిక పురోగతి

- పీఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ పథకాలపై అవగాహన కల్పించండి
- అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత
- మునగ సాగు, కొర్రమీను చేపల పెంపకాలను ప్రోత్సహించాలన్న ఎమ్మెల్యే
- అంగన్వాడీ కార్యకర్తలకు పదోన్నతి పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 29:** గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆర్థికంగా పురోగతి సాధిస్తున్నారనిమహిళల ఆర్థికాభివృద్ధికి భిన్నమార్గాలున్నాయని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో డీ.ఆర్.డి.ఏ అధికారులతో సమావేశం నిర్వహించారు. డీ.ఆర్.డి.ఏ ద్వారా మహిళల ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం కోసం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, పాడితో పాటు ఇతర రంగాల్లో మహిళలకున్న అవకాశాల గురించి వివరించాలన్నారు. మునగపంట సాగు, మునగ ఆకు అమ్మడంపై రైతులకు అవగాహన కల్పించి ఆదాయం చేకూర్చే విధంగా చూడాలన్నారు. ఉదయ్ ఆక్వా కల్చర్ ద్వారా కొర్రమీను చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని, ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (పీఎంఎఫ్ఎంఈ) ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ) రుణాల ద్వారా మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లను ఎక్కువ మందిని తయారు చేసి వారి ఆదాయాన్ని పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా కష్టమైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి వ్యవసాయ పని ముట్లు అనగా ట్రాక్టర్ కు సంబంధించిన టిల్లరు, గొర్రు, గుంటక మొదలగు వాటిని మంజూరు చేయాలన్నారు. పాడి పశువులు, గొర్రెల పెంపకం దారులకు విరివిగా రుణాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం అనంతపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 10మంది అంగన్వాడీ ఆయాలకు కార్యకర్తలుగా పదోన్నతి పత్రాలు అందజేశారు. ఐసీడీఎస్ క్లస్టర్ లో మినీ అంగన్వాడీ కార్యకర్తలకు ప్రధాన అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలను సొంత బిడ్డల్లా చూసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలన్నది.. పిల్లలకు ఇది తొలి పాఠశాల అని, ఇక్కడ వారికి విద్యా బుద్ధులతో పాటు క్రమశిక్షణతో మెలిగే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు...

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మత్స్యకార సొసైటీల బలోపేతానికి చర్యలు
- ఆక్వా రంగంలో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యం
- మంత్రులు కొల్లు రవీంద్ర, సవిత, అచ్చెన్నాయుడు





**(అంకుశం, విజయవాడ, జనవరి 29):** మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని మంత్రులు కొల్లు రవీంద్ర, సవిత, అచ్చెన్నాయుడు వెల్లడించారు. విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రం లో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య (ఆఫ్ కాఫ్) చైర్మన్, పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య (ఆఫ్ కాఫ్) నూతన చైర్మన్ యాటగిరి రాంప్రసాద్ మాట్లాడుతూ.. మత్స్యకార గ్రామాల్లో పర్యటించి, వారి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కషి చేస్తానని హామీ ఇచ్చారు. కుల, మతాలకు అతీతంగా కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై, ముఖ్యంగా మత్స్యకార సామాజిక వర్గం ఎదుర్కొన్న సమస్యలపై అనేక పోరాటాలను చేసానన్నారు. గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ప్రతి మత్స్యకారుడిని ఒక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి మత్స్యకారుడు పారిశ్రామికవేత్త గా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ.. తెలివికి, ధైర్యానికి మారుపేరు మత్యకారులని, సముద్రంతో పోరాడి చేపలను వేటాడి సమాజానికి అందించే మత్స్యకారుల ధైర్యాన్ని, కృషిని మంత్రి అభినందించారు. మత్స్యకారులు ఎప్పటి నుంచో తమ ప్రభుత్వానికి అండగా ఉంటున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వారు చేసిన కషి అమోఘమని పేర్కొన్నారు. బీసీలంటే తమ ప్రభుత్వమని.. దివంగత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, బీసీల అభివద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమల అభివద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వానికి మత్స్యకార సామాజిక వర్గం అంటే ఎంతో ఇష్టమని, స్వాతంత్ర్యం వచ్చిన 35 ఏళ్ల వరకు మత్స్యకారులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని, కానీ దివంగత స్వర్గీయ ముఖ్యమంత్రి యన్.టి రామారావు నుండి వారికి రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించిందని గుర్తుచేశారు. గత 44 ఏళ్లుగా కష్ట సుఖాల్లో మత్స్యకారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి వెన్నంటి ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్, ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యులు రెడ్డప్పగారి మాధవిరెడ్డి, అగ్ని కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాపారావు, బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్, జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు అప్పలరాజు పాల్గొన్నారు.

## నందవరంలో శిథిలావస్థలో ఉన్న పీహెచ్‌సీకి
## రూ.36 లక్షల మంజూరు చేసినరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**అంకుశం న్యూస్ ధర్మవరం, జనవరి 29:** ధర్మవరం బీజేపీ నాయకులు తొగటవీర క్షత్రియ ఎర్రజోడు లోకేష్ బుధవారం రాష్ట్ర వైద్య & ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి, నందవరం గ్రామంలో శిథిలావస్థకు చేరిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను మంత్రి వర్యులు అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, పూర్తి స్థాయిలో అవగాహన చేసుకొని ఎలాంటి ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించారు. నందవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మత్తులు, అభివృద్ధి పనుల నిమిత్తం రూ.36 లక్షల నిధులను వెంటనే మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం ఒక పరిపాలనా నిర్ణయం మాత్రమే కాకుండా, చేనేత పుణ్యక్షేత్రమైన నందవరం గ్రామంపై, అక్కడ నివసిస్తున్న ప్రజలపై ముఖ్యంగా తరతరాలుగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల ఆరోగ్యం, సంక్షేమంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ కి ఉన్న గాఢమైన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలన్న దృఢ సంకల్పంతో, సమస్యలను నేరుగా గుర్తించి వెంటనే నిర్ణయాలు తీసుకునే నాయకత్వం మంత్రి గారి ప్రత్యేకతగా ప్రజలు ప్రశంసిస్తున్నారు. చేనేత వృత్తి కేవలం ఉపాధి మాత్రమే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అనే భావనతో, ఆ రంగాన్ని బలోపేతం చేయడంలో, చేనేత కార్మికుల ఆరోగ్యం, భవిష్యత్తు భద్రత కోసం మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, గ్రామీణ ప్రజల ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారాలు అందిస్తున్న ఇలాంటి నాయకత్వమే నేటి సమాజానికి అవసరం అని నందవరం పీహెచ్‌సీకి నిధుల మంజూరు ఘటన మరోసారి నిరూపించిందని స్థానికులు పేర్కొన్నారు.

# లడ్డూ కల్తీ చేసి కోట్లాది మంది
# భక్తుల మనోభావాలు దెబ్బతీశారు








- వైసీపీ నాయకులపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- తిరుమల దేవర ఆలయంలో ఆలయ శుద్ధి చేపట్టిన ఎమ్మెల్యే సునీత



**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 29:** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ రెడ్డి అతని గ్యాంగ్ చివరకు తిరుమల లడ్డూని కూడా వదలకుండా కల్తీ చేసి కోట్లు గడించారని రాప్తాడు ఎమ్మెల్యే పరటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ కల్తీపై సిట్ సుప్రీం కోర్టుకు నివేదిక ఇచ్చిన నేపథ్యంలో ఆమె రామగిరి మండలం తిరుమల దేవర ఆలయంలో ఆలయ శుద్ధి కార్యక్రమం చేపట్టారు. టీడీపీ నాయకులతో కలిసి ఆలయాన్ని శుద్ధి చేసిన అనంతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో టీడీపీ నాయకులు కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికంగా ఉన్న నరిగమ్మ దేవాలయంలో ఆలయ శుద్ధి చేశారు. జగన్ రెడ్డికి ఇప్పటికైనా మంచి బుద్ధినివ్వాలని వారు అమ్మవారిని కోరుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుపతిలో జరిగే కల్తీ లడ్డు వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశామని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక... సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు చేసి నిగ్గు తేల్చిందన్నారు. నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారికి ప్రసాదాలు తయారు చేశారని సిట్ ఇచ్చిన ఛార్జి షీట్ లో పేర్కొందన్నారు. అయినప్పటికీ లడ్డూ కల్తీ జరగలేదన్నట్టుగా వైసీపీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. అసలు ఆవులే లేకుండా 60లక్షల లీటర్లు ఎలా సరఫరా చేస్తారని నిలదీశారు. అవకాశం ఉంటే తల్లిపాలు కూడా కల్తీ చెయ్యగల దుర్మార్గులు వైసీపీ నాయకులన్నారు. నెయ్యి కల్తీ చేయలేదు, స్వామివారికి ద్రోహం చేయలేదని ప్రమాణం చేయగలరా అని ఎమ్మెల్యే సునీత సవాల్ విసిరారు. ఇప్పటికైనా ఆ వెంకటేశ్వరస్వామిని క్షమాపణ కోరి పాప విముక్తి చేసుకోవాలని సూచించారు...

## పేదలకు కష్టం అంటే సీఎం
## చంద్రబాబు ఉదారంగా స్పందిస్తున్నారు


- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్
- నియోజకవర్గంలో 34మందికి రూ.17.10లక్షల చెక్కులు అందజేత
- ఇది పేదల పక్షాన ఉండే ప్రభుత్వమన్న శ్రీరామ్



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 29:** పేదలకు ఆరోగ్యం విషయంలో ఏ కష్టం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారని.. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. నియోజకవర్గంలోని పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. మొత్తం 34మందికి 17.10లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కొన్ని సార్లు ఎన్టీఆర్ వైద్య సేవలు అందనివారు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చంద్రబాబు ఆదుకుంటున్నారన్నారు. ఇప్పటి వరకు ధర్మవరం నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం చేశారన్నారు. వైద్య పరంగా ఎవరికి కష్టం ఉన్నా.. ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు...

## జగన్ హయంలో
## హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి

- తిరుమల లడ్డు కల్తీ విషయంలో సిట్ ద్వారా నిజాలు వెలుగులోకి వచ్చాయి
- టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు



**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 29:** దేవదేవుని ప్రసాదం విషయంలో జరిగిన మహా కల్తీ గుట్టు రట్టైందని, దీనికి వైసిపి అధినేత జగన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు ఏం సమాధానం చెప్తారని అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు ప్రశ్నించారు. తిరుమల లడ్డు ప్రసాదం తయారీలో నెయ్యిపై కల్తీ జరిగిందని, సిట్ దర్యాప్తు, చార్జి షీట్ ద్వారా ఆ విషయం బట్టబయలు కావడంపై పూల నాగరాజు గారు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. కనీసం చుక్క పాలు లేకుండా పూర్తి రసాయనాలతో నెయ్యి తయారు చేసి కోట్లాది లడ్డూలు ప్రజలకు సరఫరా చేశారన్నారు. గత వైసిపి హయాంలో ఐదేళ్లు హిందూ మతంపై, హిందూ దేవుళ్ళపై, పూజారులపై దాడులు చేశారన్నారు. టీటీడీలో అన్య మతస్థుల నియామకాలను చేపట్టారన్నారు. గతంలో రామతీర్థంలో రాముడు విగ్రహం ధ్వంసం, అంతర్వేది రథం దగ్ధం, సింహాచలం అపవిత్రత, దుర్గగుడిలో వెన్ను సింహాల చోరీ వంటి వాటిని జగన్ ప్రోత్సహించడమే కాకుండా, దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్లో దేవాలయాలు హిందూ మతంపై దాడులు జరిగాయి అన్నారు. తిరుపతిలో జరిగే లడ్డు కల్తీ వ్యవహారంపై మేము అనుమానం మాత్రమే వ్యక్తం చేశామని, నేడు సుప్రీంకోర్టు ఆధారం సిట్ దర్యాప్తులో నెయ్యి కల్తీ విషయంలో నిజం తేలింది అన్నారు. వైసిపి హయాంలో తిరుమలలో భ్రష్టు పట్టిన పాలనను, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఒక నిర్దిష్టమైన గాడిలో పెట్టారన్నారు. దాదాపు 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని స్వామి వారి ప్రసాదానికి వాడారన్నారు. కల్తీ నెయ్యి విషయంలో దాదాపు 235కోట్ల రూపాయల కుంభకోణానికి జగన్ రెడ్డి పాల్పడ్డారన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి తిరుమలను రెండు కొండలు అనే వ్యాఖ్యానించారని, ఆ తర్వాత పరిస్థితులు దేశ ప్రజలంతా చూశారన్నారు. ఇప్పటికైనా కల్తీ చేసిన వాళ్లంతా స్వామివారికి ఆగ్రహానికి గురికాక తప్పదని పూల నాగరాజు హెచ్చరించారు.

## ఎల్ఆర్ఎస్ పనులు వేగవంతం చేయాలి

- : ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్
- : నగరంలోని అహుడ కార్యాలయంలో అహుడపై అధికారులతో చైర్మన్ టి.సి.వరుణ్, సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించిన ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & అహుడ వైస్ చైర్మన్..






**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 29 :** అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో ఎల్ఆర్ఎస్ లను నిర్దేశిత సమయం పెట్టుకుని వేగవంతం చేయాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & వైస్ చైర్మన్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. నగరంలోని అహుడ కార్యాలయంలో గురువారం అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా)పై సంబంధిత అధికారులతో అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ మరియు అహుడ సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డితో కలిసి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & అహుడ వైస్ చైర్మన్ సి.విష్ణు చరణ్ సమీక్ష నిర్వహించారు.లిఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & వైస్ చైర్మన్ మాట్లాడుతూ అనధికార లేఅవుట్లు మరియు ప్లాట్ల నియంత్రణ పథకం (ఎల్ఆర్ఎస్-2020) కింద అనధికార లేఅవుట్లు / ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు అవకాశం కల్పించామని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. బిల్డింగ్ పినరైజేషన్ స్కీం ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. అర్బన్ లో ఏర్పాటు చేస్తున్న పింక్ టాయ్ లెట్స్ ను, స్విమ్మింగ్ పూల్ ని త్వరలో ప్రారంభించాలన్నారు. ఎంఐజి లేఅవుట్లలో పెండింగ్ పేమెంట్ లను వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గుండంకోనేరు టెండర్లను మళ్లీ పిలిచేలా చూడాలన్నారు. అనంతరం అహుడా కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి అర్జీదారుల నుంచి పలు అర్జీలను స్వీకరించారు. అర్జీల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.లిఈ కార్యక్రమంలో అహుడ డీఈ రేవంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజినీర్ దుష్యంత్, జీపీఓ హరీష్ చౌదరి, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.